తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
10 అక్టోబర్ 2025
పేజీలు : 08





## ప్రధాన రహదారి.. పాట్లు పడుతూనే జర్నీ

**ముషీరాబాద్ సిగ్నల్ నిత్యం రద్దీగా ఉండే మెయిన్ రోడ్డు గుంతలమయమైంది. మరోవైపు డ్రెయినేజీ కూడా పొంగిపొర్లుతోంది. పాదాచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.**

హైదరాబాద్, అక్టోబర్ 09 (జనంసాక్షి) :





## డిటిఎఫ్ దాడుల్లో పట్టుబడిన 10 లీటర్ల నాటుసారా

### ఇద్దరి అరెస్ట్

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 09 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా టాస్క్ ఫోర్స్ విభాగం శంషాబాద్ పోలీసులు గురువారం నాన్నకు రామ్ గూడ లో నిర్వహించిన దాడుల్లో ఇద్దరు వ్యక్తులు పట్టుబడడంతో పాటు వారి వద్ద నుండి పది లీటర్ల నాటు సారాను, ఒక బైకులు స్వాధీనం చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. డిటిఎఫ్ శంషాబాద్ సిఐ ప్రవీణ్ కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం... విశ్వసనీయ సమాచారం అందుకున్న డిటిఎఫ్ పోలీస్ అధికారులు నానక్ రామ్ గూడ లోని లేబర్ ప్రాంతంలో దాడులను నిర్వహించి స్థానిక లేబర్ కు నాటు సారాను విక్రయిస్తున్న బజార్ వాలే కిషన్ సింగ్, అతని భార్య బజార్ వాలే రేఖ భాయి లను అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద నుండి పది లీటర్ల నాటు సారాను పట్టుకోవడం జరిగిందని సీఐ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. 400 రూపాయలకు లీటరు చొప్పున దూల్పేట్ ప్రాంతానికి చెందిన రాధిక భాయి, శంకర్ వద్దనుండి కొనుగోలు చేసి నానక్ రామ్ గూడా లేబర్ అడ్డా వద్ద 60 రూపాయలకు 90 ఎం.ఎల్ చొప్పున విక్రయిస్తున్నారని



వారితోపాటు వారి వినియోగించిన స్కూటర్ను సైతం అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ తెలియజేశారు.

## రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ఛైర్మన్‌గా గంగని హరికృష్ణ నియామకం



**రాజేంద్రనగర్, అక్టోబర్9(జనం సాక్షి) :** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ఛైర్మన్‌గా గంగని హరికృష్ణని ఎన్నుకు న్నారు.ఈ సందర్భంగా గురువారం ఎస్సీ కార్పొరేషన్ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రితం, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు.ఈ కార్యక్రమం లో తెలంగాణా ఎస్సీ విభాగం వైస్ చెర్మన్ జల్పల్లి నరేందర్ పాల్గొన్నారు.

## బస్ చార్జీల పెంపుతో బస్ భవన్‌కు తరలిన మణికొండ బిఆర్ఎస్ శ్రేణులు




**రాజేంద్రనగర్, అక్టోబర్9 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన చలో బస్ భవన్ పిలుపు మేరకు మణికొండ మునిసిపాలిటీ నుండి బయలు దేరి పుప్పాలగూడ నివాసి హరీశ్ రావుతో క్యాటరింగ్ మెహిదీపట్నం నుండి బస్ భవన్ కు తరలివెళ్ళిన స్థానిక అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, శ్రీశైలం, భాను చందర్, సుమనళిని, మహేందర్, సింగ దాసరి శ్రీబాబు, రాజేంద్ర ప్రసాద్, విజయ లక్ష్మి, బాబు రావు, యాలల కిరణ్ తది తరులు ప్రస్తుత తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ పాలన సాగిస్తూ ఆరు గ్యారంటీలు ఆరబెట్టి 420 హామీలు తుంగలో తొక్కి మహిళలకు ఉచిత ప్రయాణమని, పురుషులకు రెట్టింపు టికెట్ ధర పెంచడం ప్రజలను మోసం చేయడమేనని, ఎలెక్ట్రిక్ బస్సుల పేరిట మరో మారు ఛార్జీలను పెంచుతూ ప్రజలను మోసం చేయడమేనని వారు అన్నారు.

## ఎస్టీలను ఆదుకున్నది బీఆర్ఎస్ పార్టీనే..

### పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరిన పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ అధ్యకుడు

**తాండూరు పెద్ధేముల్ అక్టోబర్ 9(జనంసాక్షి) :** దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులకు, కార్యకర్తలకు పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రాధాన్యం లభించడం లేదని. కష్టపడి పని చేసిన కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో విలువలేదని పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వాపోయారు. గురువారం పెద్దేముల్ మండల కాంగ్రెస్





పార్టీ ఎస్టి సెల్ నాయకులు కార్యకర్తలు ఎర్రగడ్డ తండాలో పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ముందు నుంచి ఉన్న నాయకులకు, కార్యకర్తలకు ప్రాధాన్యం లేదన్నారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు పార్టీ అధికారంలోకి వచ్చాక న్యాయం జరగలేదన్నారు. గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత మాజీ సీఎం కేసిఆర్ కే దక్కుతుందని తెలిపారు. ఎస్టిలను ఆదుకున్నది బీఆర్ఎస్ పార్టీనే అని వారు అన్నారు. పార్టీలో చేరిన వారిలో నారాయణ, శంకర్, గోపాల్, గోపాల్ చవాన్, మోహన్ సింగ్, జగన్, లక్ష్మణ్, రాము తదితరులు ఉన్నారు. పార్టీ లో చేరిన వారికి పైలెట్ రోహిత్ రెడ్డి బిఆర్ఎస్ కండువా కప్పి ఆహ్వానించారు.



## అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్

**కాప్రా, అక్టోబర్ 09 (జనంసాక్షి) :** చర్లపల్లి డివిజన్‌లో పలు కాలనీలలో అభివృద్ధి పనులను జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ప్రారంభించారు. డివిజన్‌లోని సాయినగర్ కాలనీ, రామకృష్ణ నగర్ కాలనీ, ముస్లిం బస్తీ ఎస్సీ బస్తీలో రోడ్ పనులను అధికారులతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీదేవి మాట్లాడుతూ డివిజన్లోని ప్రతి కాలనీకి మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ప్రజల నిత్య రవాణా సౌకర్యం కోసం ఈ రోడ్ పనులు అత్యవసరమని పేర్కొన్నారు. నాణ్యతతో కూడిన రోడ్లు నిర్మించాలనే ఉద్దేశ్యంతో కాంట్రాక్టర్‌కు అవసరమైన సూచనలు ఇచ్చారు.ద

ప్రజల అభ్యర్థన మేరకు ఈ పనులు వేగంగా పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో చర్లపల్లి డివిజన్ అభివృద్ధి ప్రతిబింబమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ అభిషేక్, వివిధ కాలనీలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మారు

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్



**మహేశ్వరం,అక్టోబర్9(జనం సాక్షి):** కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ అన్నారు.గురువారం మహేశ్వరం మండలం గొల్లూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలకు చెందిన 25 మంది కార్యకర్తలు బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్,అందెల శ్రీరాములు యాదవ్,యాదిష్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలల్లో కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు.బీజేపీ నాయకులందరూ కలిసికట్టుగా పనిచేసి బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అనంతయ్య గౌడ్,మిద్దె సుదర్శన్ రెడ్డి,కుండే వెంకటేష్,మాధవచారి,శ్రీనివాస్ యాదవ్,ప్రభాకర్ రెడ్డి,రఘుపతి గౌడ్ పలువురు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టారో పంపు సెట్లపై మెకానిక్ లకు అవగాహన



**కేశంపేట, అక్టోబర్ 9 ( జనం సాక్షి ) :** మండల కేంద్రంలోని ఏఆర్కే ఫంక్షన్ హాల్లో టారో వ్యవసాయ పంపు సెట్లపై కంపెనీ సిబ్బంది మండలంలోని బోరు మోటర్ మెకానిక్ లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టెక్స్ మో టారో కంపెనీ హైదరాబాద్ బ్రాంచ్ మేనేజర్ డి. మహేష్ మాట్లాడుతూ.. టారో మోటార్స్ పై కంపెనీ రెండు సంవత్సరాల వారంటీ ఇవ్వడం జరుగుతుందన్నారు. 15 సంవత్సరాల పాటు స్పేర్ పార్ట్స్ సప్లై ఉంటుందని తెలిపారు. మోటార్ పంపులు వాడిన ప్రతి పదిమంది వినియోగదారులలో 9 మంది నాణ్యత బాగుందని అంటున్నారన్నారు. మెకానిక్ లకు అవగాహన కల్పిస్తూ వారి నుండి సలహాలు సూచనలు తీసుకున్నారు. అనంతరం సీనియర్ మెకానిక్ లను కంపెనీ సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సేల్స్ ఆఫీసర్ టి.కిషోర్, సర్వీస్ ఇంజనీర్స్ జి. కృష్ణమోహన్ , జి. సతీష్, మండల టారో పంప్స్ డీలర్ బాలరాజ్, లేమామిడి మాజీ సర్పంచులు శ్రీశైలం గౌడ్, అంజిరెడ్డి, నాయకులు జగత్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, ధనుంజయ గౌడ్, బాలయ్య, చుక్క రాజు, సుధాకర్, మెకానిక్ లు పాల్గొన్నారు.

## రాష్ట్ర మున్సిపల్ మహాసభను విజయవంతం చేయాలి

### సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అల్లీ దేవేందర్

**మొయినాబాద్ జనం సాక్షి అక్టోబర్ 09:** మున్సిపల్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అల్లి దేవేందర్ పేర్కొన్నారు. గురువారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మొయినాబాద్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్లి దేవేందర్ హాజరై మాట్లాడుతూ ఈనెల 14,15 తేదీలలో రంగారెడ్డి జిల్లాలోని తుర్కయంజాల్ లో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఐదవ రాష్ట్ర మహాసభ జరుగుతుందని ఈ మహాసభలను కార్మికులందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ యూనియన్ రాష్ట్ర మహాసభలలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రెండు రోజులు చర్చించి కార్మికుల సమస్యలపై భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మున్సిపల్ యూనియన్ గౌరవాధ్యక్షులు రత్నం, అధ్యక్షులు సుధాకర్ ప్రధాన కార్యదర్శి సురేష్ ఉపాధ్యక్షులు ప్రవీణ్, నరసింహ, అంజయ్య రామచందర్ శివ లక్ష్మమ్మ సాలమ్మ లతా తదితరులు పాల్గొన్నారు



# అయ్యప్ప దీక్ష ఎంతో కఠికనమైనది



**మొయినాబాద్ జనం సాక్షి అక్టోబర్ 09:**కేరళలోని అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు గత రెండు సంవత్సరాలుగా కాలిడకన బయలుదేరులున్న అయ్యప్ప మాలధారులు ఎంతో పుణ్యామత్ములని వారికి అయ్యప్ప స్వామి అనుగ్రహం జీవితంతం వారి ఆశీస్సులు అండగా ఉంటాయని ప్రముఖ ఆధ్యాత్మిక వేత కేశవ్ గురుస్వామి పేర్కొన్నారు. కాలిడనకన శబరిమలకు వెళ్లడం ఎంతో అభినందనీయమని చెప్పారు. మెయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామానికి చెందిన ముదిగొండ మహేందర్ యాదవ్ 18 సార్లు అయ్యప్ప మాల ధరించి కాలిడకన గురువారం ఇరుముడి కట్టుకొటి శబరిమలకు పాదయాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా హిమాయత్ నగర్లోని హనుమాన్ దేవాలయంలో ఆయనకు శ్రీశ్రీశ్రీ ప్రముఖ కేశవ్ గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు చేసి ఉరుముడి కట్టి శబరిమలకు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష ఎంతో పవిత్రమైనదని అందులో కాలినడకన శబరికి వెళ్ల ఎంతో మంచి పరిణామన్నారు. అయ్యప్ప దీక్ష అంటే జీవితంలో మనిషి ప్రవర్తనను ఎంతో మార్పు చేస్తుందని.. ప్రతి ఒక్కరూ దైవచింతను అలవార్చుకోవాలని సూచించారు. అయ్యప్ప దయ ఉంటే అన్ని ఉన్నట్లేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో హిమాయత్ నగర్ సన్నిదానం గురుస్వామి నూనె మురళి, నాయకులు ముదిగొండ రవి యాదవ్, మంజుల, శాంతియువజన సంఘం అధ్యక్షుడు నరేష్ ముదిరాజ్. మాజీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, పలువురు అయ్యప్ప భక్తులు

## కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ బాకీ కార్డు

### కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజలకు వివరించాలి

### మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



తాండూరు అక్టోబర్ 9(జనంసాక్షి)కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ బాకీ కార్డు కు శ్రీకారం చుట్టడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని తన నివాసంలో తాండూరు నియోజకవర్గ పరిధిలోని బషీరాబాద్, యాలాల, తాండూరు మండలాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీకారం చుడుతున్న కాంగ్రెస్ బాకీ కార్డు కరపత్రాలను పైలెట్ రోహిత్ రెడ్డి పార్టీ నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో 420 హామిలను ఇచ్చి.. 100 రోజుల్లోనే అమలు చేస్తామని చెప్పిందని గుర్తుచేశారు. 22 నెలలు గడుస్తున్నా హామిలను సక్రమంగా అమలు చేయకుండా దగా చేసిందని విమర్శించారు. అడ్డగోలు హామీలు, అబద్ధపు పునాధులపై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డుల ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు గడప గడపకు కాంగ్రెస్ బాకీ కార్డులను తీసుకెళ్లాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ప్రజలకు వివరించి చైతన్య పర్చేలా పనిచేయాలన్నారు. ఒక్కొక్కరికి కాంగ్రెస్ పార్టీ ఎంత బాకీ పడిందో తెలిపేందుకు బాకీ కార్డును బ్రహ్మాస్త్రంలా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్ చారి, వెంకట్ రెడ్డి, వీరేందర్ రెడ్డి, నర్సిరెడ్డి, రవీందర్ రెడ్డి, ఆర్సీ గౌడ్, పటేల్ ఉమాశంకర్, శకుంతల దేశ్ పాండే, చంటియాదవ్, ఎబినేజర్, సందీప్ రెడ్డి, వివిధ ప్రాంతాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి సంక్షేమంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**కొడంగల్ ,అక్టోబర్ 09 (జనం సాక్షి):**కొడంగల్ మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు నియోజకవర్గ గ్రామాల అభివృద్ధికి ఆకర్షితులై కొడంగల్ నియోజకవర్గం ఇంచార్జ్ తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ ,హస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తూర్పు బీములు సమక్షంలో పలువురిని కాంగ్రెస్ పార్టీలోకి కండువా కాపీ తిరుపతి రెడ్డి ఆహ్వానించారు.పార్టీలో చేరినవారు ఏంట్ల మల్లప్ప, కొడంగంటి మణికేప్ప,బైండ్ల హనుమంతు,కోట్ల శ్రీశైలం గౌడ్, నారాయణ,చాకలి మొగులయ్య, కరీం, చెన్నప్ప, కొండ సైదప్ప, మద్దూర్ అనంతప్ప,పాలమూరు సైదప్ప , తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## విధుల్లో చేరిన జీపీవో అధికారులు



**మర్పల్లి అక్టోబర్ 09 (జనంసాక్షి)** నూతనంగా విధుల్లో చేరిన జిపిఓ లు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని తహసిల్దార్ పురుషోత్తం పేర్కొన్నారు. గురువారం తహసిల్దార్ పురుషోత్తం మాట్లాడుతూ.. ఇతర శాఖలో సర్దుబాటైన విఆర్ఓ వీఆర్ఏ వ్యవస్థలను దించి వారిని గ్రామ పాల్నాది కాలుగా నియమించిందని మండలం లో 12 మంది చేరారని పేర్కొన్నారు . క్లస్టర్ కు ఒకరు చొప్పున నియమితులు అయ్యారన్నారు. మన్నే అమృత మర్పల్లి, ఎన్ అనిల్ కుమార్ కొత్లాపూర్, పవన్ కుమార్ వనుపల్లి, పట్లుర్ ,బిల్కల్, బురెం అనిల్ కుమార్ , పిలిగు ండ్ల, జీడిగింజల బాలరాజు, మోహిన్ డి, భూ చన్పల్లి, పిట్ల రమేష్ కుమార్, కల్కోడ, హైమద్ మియా, సిరిపురం, కె అంబర్ సింగ్, కొంషాట్ పల్లి, ఘనపూర్, కావలి శ్రీనివాస్,కోటమ్మర్పల్లి, కే రవి, వీర్లపల్లి, గ్రామాలకు జిపిఓ లగా నియమితులయ్యారని తెలిపారు. గ్రామస్థాయిలో ఏ సమస్యలు ఉన్న జీపీ ఓ దృష్టికి తీసుకు వస్తే పరిష్కారానికి సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు

## చలో బస్ భవన్ పిలుపుతో అల్వాల్లో టీఆర్ఎస్ నేతల అరెస్ట్

**అల్వాల్, అక్టోబర్ 9 (జనంసాక్షి ):** ఆర్టీసీ టికెట్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ టీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన 'చలో బస్ భవన్' పిలుపు నేపథ్యంలో గురువారం ఉదయం పోలీసులు పలువురు నేతలని ముందస్తు చర్యల భాగంగా అదుపులోకి తీసుకున్నారు. అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి, వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్తో పాటు అనిల్ కిషోర్ గౌడ్, విజయ్ శేఖర్, జావిద్, మహేష్, సాజిద్, జామ మహేందర్, ఢిల్లీ పరమేష్, చరణ్, గిరి తదితరులను పోలీసులు అరెస్టు చేసి అల్వాల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

# పేదరికాన్ని జయించి ఆదర్శంగా నిలిచి



మొయినాబాద్ జనం సాక్షి అక్టోబర్ 09: పేదరికం జయించి ఆదర్శంగా నిలిచిన మల్లాపురం శివమణి అని గ్రామ మాజీ సర్పంచ్ బసవాపురం స్వప్న అంజయ్య గౌడ్ పేర్కొన్నారు. మొయినాబాద్ మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన మల్లాపురం శివమణి గ్రూపు2లో అర్హత సాధించి తన పట్టుదలను నిరూపించారన్నారు. నాలుగేళ్ల వయసులో తల్లిదండ్రులను కోల్పోయి అమ్మమ్మ వద్ద మేకలు కాపరిగా జీవనం కొనసాగిస్తూ ఉన్నత విద్యపై మక్కువతో ఇష్టంతో ఎంబీఏ వరకు పూర్తి చేసి ఉన్నత విద్యలో రాణిస్తూ గ్రూప్ 2లో అర్హత సాధించి యువతకు మార్గదర్శకంగా నిలిచారన్నారు. అదేవిధంగా యువత ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని తమ యొక్క లక్ష్యాన్ని పూర్తిచేసే వరకు పట్టుదలతో అంకితభావంతో చదువులో రాణిస్తూ యువత లక్ష్యాలను సాధించాలని అన్నారు ఈ సందర్భంగా నక్కలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ లిబసవపురం సప్న అంజయ్య గౌడ్లి మాట్లాడుతూ ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకొని తన లక్ష్యం వైపు పట్టుదలతో రాణించి గ్రూప్2లో అర్హత సాధించిన మల్లాపురం శివమణి గారిని అభినందిస్తూ వారిని ఘనంగా సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బసవపురం సప్న అంజయ్య గౌడ్ గారితో కలిసి గ్రామ పెద్దలు యువకులు ఎం రాములు, కే నర్సింలు, షేక్ నయం,సిహెచ్ సత్తయ్య,కామ్యాకుమార్, శ్రీకాంత్ కారోబార్ నరేందర్, ఎం యాదయ్య,గుత్తి వెంకటేష్, అఖిల్ గౌడ్, శ్రీనాథ్,కిట్టు తదితరులు పాల్గొని ఘనంగా సత్కరించడం జరిగింది

## బీసీలంతా ఏకతాటి పైకి రావాలి: బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రమేష్ గౌడ్



**శామీర్ పేట్ ( జనంసాక్షి)**42% బిసి బిల్లుపై గురువారం రోజు న్యాయస్థానం స్టే విధించడం చాలా బాధాకరమని బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ గౌడ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 42 శాతం బీసీలకు దగ్గర దాక వచ్చిన అవకాశాన్ని దూరం చేసినందుకు చాలా చాలా బాధా కరం అన్నారు.అన్ని పార్టీలు కలిసి బీసీ ఉద్యమం చాలా తీవ్రతరంగా చేసి తెలంగాణ కోసం పోరాటం చేసినట్టు బీసీల కోసం పోరాటం చేసి కోర్టు ద్వారా 42 శాతం బీసీలకు వచ్చే విధంగా పోరాటం చేయ్యాలన్నారు. అన్ని రాజకీయ నాయకులపై ఒత్తిడి తీసుకువచ్చి బీసీలకు ఫుల్ సపోర్ట్ గా నిలబడాలని ఇప్పుడే బీసీలంతా ఏక తాటిపై నిలబడి పెద్ద ఉద్యమంగా చేయ్యాలని బీసీలు పోరాటంతో గెలుచుకోవాలని డిమాండ్ చేశారు. 42% బీసీలకు వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉన్నామని గురువారం రోజు జరిగిన సంఘటన చాలా బాధాకరమన్నారు. రేపటి నుండి బీసీ ఉద్యమం పెద్ద ఎత్తున చేసి మనము 42% సాధించుకోవాలని మొండి పట్టు పట్టాలన్నారు.ఈ అవకాశం మళ్ళీ రావాలంటే చాలా ఇబ్బందికరమని దయచేసి బీసీ నాయకులు అంతా బయటకు వచ్చి రేపటి నుంచి ఉద్యమంలో డాక్టర్ రమేష్ గౌడ్ పిలుపు నిచ్చారు.

## ఏటీసీ భవనాన్ని పరిశీలించిన...జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



**మహేశ్వరం,అక్టోబర్ 9(జనంసాక్షి):**కందుకూరు మండలం పంజాగూడలో నిర్మిస్తున్న ఏటీసీ భవనాన్ని గురువారం జిల్లా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు.వచ్చే విద్యా సంవత్సరం నాటికి విద్యార్థులకు ఏటీసీ భవనాన్ని అందుబాటులోకి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఇన్చార్జి ప్రిన్సిపాల్ లక్ష్మణ్ కు సూచించారు.ఏటీసీ బిల్డింగ్ పనులు 95 శాతం పూర్తి అయ్యవన్నారు.అనంతరం కందుకూరు తహశీల్దార్ కార్యాలయంలో ఎంపీటీసీ సభ్యుల నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు.రిటర్నింగ్ అధికారులకు కలెక్టర్ పలు సూచనలుచేశారు.ఈ కార్యక్రమంలో కందుకూరుఆర్డీవోతహశీల్దార్ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చి దిద్దాలి: అలియాబాద్ మున్సిపల్ కమీషనర్ చంద్ర శేఖర్



**శామీర్ పేట్ ( జనంసాక్షి)**శామీర్ పేట్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం రోజున కళాశాల జాతీయ సేవా పథకం వాలంటీర్లు మజీద్ పూర్ గ్రామంలో ఏడు రోజుల గ్రామ శిబిరం కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలియాబాద్ మున్సిపల్ కమీషనర్ కె. చంద్రశేఖర్ విచ్చేసి వాలంటర్లకు ఎన్ఎస్ఎస్ క్యాప్ లు అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఆయన మాట్లాడు తూ.. గ్రామ అభివృద్ధిలో ప్రతీ వాలంటీర్ విద్యార్థినులు చురుకుగా పాల్గొనాలని, ప్లాస్టిక్ రహిత గ్రామంగా నిర్మించాలని అందుకు గ్రామ ప్రజలంతా విద్యార్థులకు సహకరించాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ చేతన మాట్లాడుతూ..ఈ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులలో సేవా దృకృథంతో పాటు సామాజిక స్పృహ, గ్రామ ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్గుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్, అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ డా. వి స్రవంతి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. అనిత, పీడి డా.హైమావతి అధ్యాపక బృందం, గ్రామ పెద్దలు, మజీద్పూర్ ప్రజలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మనో ధైర్యం

### మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**తాండూరు అక్టోబర్ 9(జనంసాక్షి)**బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మనోధైర్యం కల్పించారు.గురువారంయాలాల మండలం కోకట్ గ్రామంలో పలు కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పరమర్శించారు.ఈ సందర్భంగాపైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ కోకట్ వెంకట్ రెడ్డిని కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎవరు కూడా అధైర్య పడకండి అండగా ఉంటానని భరోసా కల్పించారు.పైలెట్ వెంట బిఆర్ఎస్ పార్టీ యాలాల మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మండల నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## అనారోగ్య సమస్యలతో బాధపడుతూ బావిలో పడిన వ్యక్తి మృతి



**చేవెళ్ల, అక్టోబరు 09 (జనంసాక్షి)** ఆనారోగ్య సమస్యతో భాధపడుతూ పంచాయతీ కార్మికుడు వ్యవసాయ బావిలో పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని నావుల యపల్లి గ్రామంలో గురు వారం ఉయదం చోటు చేసుకుంది. చేవెళ్ల ఎస్సై వనం శిరిష తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామైన నావులయపల్లి గ్రామానికి చెందిన తెలుగు భీమాయ్య (58) అంతారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్మికుడిగా పని చేస్తున్నాడు. అయితే బీమాయ్య గత కొంతకాలంగా చెవి నొప్పితో పాటు ఇతర అనారోగ్య సమస్యలతో భాదపడుతున్నాడు. అయితే గురువారం ఉదయం 9 గంటలకు ఆసుపత్రికి వెళుతున్నట్లు చెప్పి ఇంటి నుంచి బీమయ్య బయటకు వెళ్లాడు. తిరిగి ఉదయం 10 గంటలకు ఇంటికి సైకిల్పై వస్తున్న క్రమంలో గ్రామంలో ఉన్న రాములుగౌడ్ వ్యవసాయ భావిలో ఈత వెళ్తున్నట్లు భార్య ఆంజమ్మతో చెప్పాడు. ఈ సమయంలో ఈతకు ఎందుకు వెళ్తున్నవాని భర్తతో వాదించిన వినిపించుకోకుండా భర్య చూస్తుండగానే వ్యవసాయ బావిలో ఈతకు దిగారు. కొద్దిసేపు బావిలో ఈత కొడుతునే లోపలికి మూనిగిపోయాడు. ఇంతలో భార్య కేకలు వేయడంతో చుట్టుపక్కలవారు వచ్చి బావిలో మునిగిపోయిన బీమయ్యను ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో ఫైర్ సిబ్బంది వచ్చి మృతదేహన్ని బావి నుంచి బటయకు తీశారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. చెవినొప్పితోపాటు ఆనారోగ్యం వలనే బావిలో పడి మృతి చెందాడని మృతుని భార్య అంజమ్మ పోలీస్ లకు పిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీస్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శిరీష తెలిపారు.

## ఐడిబిఐ బ్యాంకు ఆధ్వర్యంలో విద్యార్థులకు సామాగ్రి పంపిణీ

**రాజేంద్రనగర్, అక్టోబర్9 (జనం సాక్షి)** నెక్నాంపూర్ ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్ సెమీస్ అద్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఐడిబిఐ బ్యాంక్ వారు ఎంపీపీఎస్ ఐడిబిఐ పాఠశాలకు కంప్యూటర్ టేబుల్, కంప్యూటర్ చైర్స్, లైబ్రరీ రాక్స్ 6, ఆఫీస్ టేబుల్ , ఆఫీస్ చైర్స్ , ఇనుప రాక్స్ -2 లను పంపిణీ చేశారు.వీటీ వల్ల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించబడతాయి , ఇట్టి కార్యక్రమానికి ఐడిబిఐ బ్యాంక్ ప్రాంతీయ కో-ఆర్డినేటర్ కునల్ బ్యాంక్ మేనేజర్ జయ కుమార్, అఖిలేష్,జై సింగ్ లు, మాజీ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ , మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి , మాజీ కౌన్సిలర్ రామ కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దోమ బీజేపీ జడ్పిటిసి అభ్యర్థి రేసులో సీత్వ అనంతమ్మ బాలరాజ్



**దోమ అక్టోబర్ 09 జనం సాక్షి.**వికారాబాద్ జిల్లా దోమ మండలంలోని జడ్పిటిసి రేసులో సీత్వ అనంతమ్మ బాలరాజ్ పోటీ చేయనున్నట్టు ప్రకటనలో తెలిపారు. బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అనంతమ్మ బాలరాజ్ ప్రజల సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం ప్రగతిని ముందుకు తీసుకురావడంలో కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలు స్కీములు సమగ్రంగా ప్రజలకు చేరేలా తాము కృషి చేస్తామని తెలియజేశారు. బీసీలపై కుట్రలతో తన అనుచరులతో పిటిషన్ వేయించి ఎలక్షన్ రద్దు చేయడం వెనకాల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత్ర గణనీయంగా ఉందని అనంతమ్మ బాలరాజ్ పేర్కొన్నారు. బీసీలను అన్యాయానికి గురి చేస్తే భవిష్యత్తులో అనుభవించక తప్పదని తెలిపారు...

## నేడు ఎస్‌జిఎఫ్ జోనల్ స్థాయి ఖో-ఖో టోర్నమెంట్ సెలక్షన్స్

**ఘట్కేసర్, అక్టోబర్, 09 (జనం సాక్షి):** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం శుక్రవారం10వ తారీకున 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఘట్కేసర్ జోనల్ స్థాయి ఖో-ఖో టోర్నమెంట్ సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు జోనల్ కార్యదర్శి కే. శ్రీరాములు తెలిపారు. అండర్ 14, 17 సంవత్సరాల బాల, బాలికలు క్రీడల్లో పాల్గొంటారని, అండర్ పోటీల్లో పాల్గొనే వారు 2009 జనవరి 1 తర్వాత జన్మించి ఉండాలని, అండర్ 17 వారు 2019 జనవరి 1 తర్వాత జన్మించి ఉండాలన్నారు. ఈ క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు స్కూల్ బోనఫైడ్, ఆధార్ జిరాక్స్ లతో ఉదయం గం.9.00 లకు ఔషపూర్ లోని సెయింట్ పాల్స్ హై స్కూల్ వద్ద రిపోర్ట్ చేయాలన్నారు. ఇతర వివరాల కొరకు ఫిజికల్ డైరెక్టర్లు టి భాస్కర్, ఫోన్ నెం. 9154525644, మల్లేష్, ఫోన్ నెం. 9390068408 ను సంప్రదించాలని జోనల్ కార్యదర్శి శ్రీరాములు మీడియా సమావేశంలో తెలిపారు.

## మృతుల కుటుంబాలకు పైలెట్ పరామర్శ

### మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి





**పెద్దేముల్ అక్టోబర్ 9(జనంసాక్షి) :** మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పరామర్శించారు. పెద్దేముల్ మండలం గాజీపూర్ నారాయణరెడ్డి సతీమణి మాన్యమ్మ మరియు తట్టేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పార్వతమ్మ ఇటీవల మృతి చెందగా గురువారం మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి మృతుల కుటుంబ సభ్యులతో మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతి చెందిన మానెమ్మ మరియు పార్వతమ్మల ఆత్మకు శాంతి చేకూరాలని పెంచారు. పైలెట్ వెంట బిఆర్ఎస్ పెద్దేముల్ మండల పార్టీ నాయకులు,తదితరులు ఉన్నారు.

## మొత్తానికి రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్ల డ్రామా బైటపడింది

### దోమ మండల మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం



**దోమ అక్టోబర్ 09 (జనంసాక్షి) :** తెలంగాణలో భయంతో స్థానిక ఎన్నికలను పెట్టలేక వాయిదా వేయించుకోవడానికే 42% శాతం బీసీ రిజర్వేషన్ల అంశం ముందుకు తెచ్చారన్నది స్పష్టమైంది. ఎట్టకేలకు స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా ఉండటానికి సీఎం రేవంత్ రెడ్డికి కొంత సమయం దక్కింది. గతంలో రాష్ట్రాలు కులాల వారీగా రిజర్వేషన్లు అడిగితే జైలులో పెట్టాలన్న రేవంత్ రెడ్డి సడన్‌గా బీసీల కోసం పోరాడుతున్నా అంటే పంచాతంత్రం లోని "జిత్తులమారి నక్క" కథ గుర్తుకు తెస్తుంది. కానీ బీసీ లకు 42%శాతం రిజర్వేషన్ల నిర్ణయంతో అగ్రకులాలు ఒకవైపు రేవంత్‌పై విమర్శలు గుప్పిస్తుండగా, ఇప్పుడు ఈ కోర్టు డ్రామా చూసి బీసీ వర్గాలు కూడా ఇది అంతా సీఎం రేవంత్ రెడ్డి ఆడిన రాజకీయ నాటకంలోని భాగమేనని అర్థం చేసుకున్నట్టుగా కనిపిస్తోంది. మొత్తం మీద, బీసీ రిజర్వేషన్ల అంశంతో మొదలైన ఈ "మోసం" చివరికి కాంగ్రెస్‌పై ప్రజల్లో వ్యతిరేకతను మరింత పెంచే దిశగా వెళ్తుతోందని సీనియర్ నేతల మధ్య చర్చ నడుస్తోంది అని దోమ మండల మాజి వైస్ ఎంపీపీ మల్లేశం అన్నారు.

## గెరిల్లా పోరాట యోధుడు ఎర్నెస్టో చేగువేరా



**కాప్రా, అక్టోబర్ 9 (జనం సాక్షి ) :** గెరిల్లా పోరాట యోధుడు, ధైర్యశాలి, మూర్తీభవించిన మానవత్వం వంటి విలువలు కలిగిన మహనీయుడు ఎర్నెస్టో చేగువేరాలని అని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్ అన్నారు. చేగువేరా వర్ధంతి సందర్భంగా ఈసీఐఎల్ లోని ఏఐవైఎఫ్ జిల్లా కార్యాలయంలో చేగువేరా చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. టి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ క్యూబాలో జన్మించిన చేగువేరా కేవలం తన దేశానికే కాక అనేక దేశాలలో పర్యటించి పెట్టుబడిదారీ వ్యవస్థపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన గొప్ప యోధుడు అని వారు ఉద్ఘాటించారు. వంద పండ్లను ఒక్కడే దాచుకోవడం క్యాపిటలిజం– ఉన్నదాంట్లో అందరూ పంచుకోవడం కమ్యూ నిజం అని చెప్పిన చేగువేరా మాటలు ప్రజా ఆకాంక్షలకు అద్దం పడుతుందని వారు అన్నారు.చేగువేరా అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించాడని అన్నారు. విప్లవం అనేది పక్వానికొచ్చినప్పుడు కిందపడే ఆపిల్ పండుకాదని. మనమే దాన్ని పోరాడి సాధించుకోవాలన్నారు. ముఖ్యంగా స్థానిక ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసి, వారిని విప్లవోద్యమం వైపు మళ్ళించకుండా విప్లవాన్ని విజయవంతం చేయడం అసాధ్యమని చే అనేక సందర్భాల్లో చెప్పారన్నారు. రైతాంగం, కార్మిక వర్గం అనే రెండు పట్టాలమీద విప్లవమనే రైలు ప్రయాణం చేయాల్సి ఉంటుందని, తడిమట్టి ముద్ద, మార్క్సిజం మౌలిక భావనలు రెండూ ఒక్కటే అన్నారు. కుమ్మరి కళాకారుని చేతుల్లో ఆ చక్రం మీద మనిషి అవసరం కోసం వివిధ ఆకృతుల్ని రూపొందించినట్లుగా ఆయా సమాజాల భౌతిక పరిస్థితుల్ని బట్టి మార్క్సిజాన్ని అన్వయించుకోవచ్చన్నారు.ఎన్ని రాజకీయ అభిప్రాయాలున్నా, సైద్ధాంతిక విభేదాలున్నా అంతిమంగా ప్రజల విముక్తే విప్లవకారుడి ధ్యేయం కావాలన్నారు. చేగువేరా తాను జీవితాంతం ఏ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడాడో అదే అతన్ని ఫ్యాషన్ ఐకాన్ గా మార్చేసి,ఆయన పేరు మీద నేటికీ వందల కోట్ల వ్యాపారం చేయడం విషాదకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు రాజ్ కుమార్, అనిత ఉప్పల్ నియోజకవర్గం ఆఫీస్ బేరర్స్ సాయికుమార్, హసీనా, ప్రేమ్, స్వప్న, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## బద్య నాయక్ తండాలో పోషణ, తల్లిపాల వారోత్సవాలు



**దోమ అక్టోబర్ 09 జనంసాక్షి :** వికారాబాద్ జిల్లా దోమ మండలం బద్య నాయక్ తండాలో తల్లిపాలకు ఉన్న ప్రాధాన్యత గురించి మహిళలకు గర్భిణి స్త్రీలకు అవగాహన కల్పించారు. సూపర్వైజర్ జగనమ్మ ముర్రుపాలు బిడ్డకు రోగ నిరోధక శక్తిని పెంచుతుందని తెలిపారు. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని వాళ్లకి అవగాహన కల్పించారు. శిశువు పెరగడానికి తల్లిపాలు ఎంతో ముఖ్యమని గర్భిణీలకు స్త్రీలకు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పట్లవత్ దేవి, మూడవత్ కవిత, గర్భిణీలు తదితరులు ఉన్నారు.

## మాదిగల బొందలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**యాచారం, అక్టోబర్ 9(జనం సాక్షి) :** మాదిగల బొందలను అక్రమంగా జెసిబి పెట్టి కూలగొట్టిన సంఘటన యాచారం మండలంలోని గున్గల్ గ్రామంలో చోటుచేసుకుంది, గ్రామంలోని బండ్లోని భాయ్, కొంగలమర్రి వద్ద ఉన్న మాదిగల బొందలను గ్రామానికి చెందిన మచ్చ మల్లేష్ జెసిబి పెట్టి బొందలను కూలగొట్టి మట్టిని అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న బైండ్ల మాదిగ కులస్తులు గురువారం గ్రామ జిపిఓ లక్ష్మణ్, స్థానిక పోలీసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కుంటి నరసింహ మాట్లాడుతూ గత నాలుగు నెలల నుంచి వ్యవసాయ భూములలో కోరీలను తొలగించి మట్టిని అమ్ముకున్న వ్యక్తి పై సత్వరమే తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బైండ్ల హక్కుల పోరాట సమితి నాయకులు వెంకటేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్యోన్యను కలిసిన కొండపల్లి రాములు



**మహేశ్వరం,అక్టోబర్9 (జనంసాక్షి) :** సీఐడీ ఆఫ్ పోలీస్ శాఖ సూపరిడెంట్ అన్యోన్య ను బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సేవా సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కొండపల్లి రాములు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొండపల్లి రాములు మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి రాములు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల హామీ అంతా ఒక నాటకం

**చేవెళ్ల, అక్టోబర్ 09 (జనంసాక్షి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ కేవలం ప్రజలను మోసగించే నాటకమని బీఆర్ఎస్ చేవెళ్ల మండల ఉపాధ్యక్షుడు రామాగౌడ్ విమర్శించారు. గురువారం బీసీ రిజ్వేషన్ల 42%పై హైకోర్టు ఎన్నికల స్టే విధించిన సందర్భంగా రామాగౌడ్ మాట్లాడుతూ...ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికే ప్రభుత్వం ఇలాంటి ప్రకటనలు చేస్తోందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక 22 నెలలు గడిచినా పంచాయతీ పాలన కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పాలనాపరమైన వైఫల్యాలను దాచిపెట్టేందుకే రిజర్వేషన్ హామీల రూపంలో ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. బీసీలకు నిజమైన న్యాయం చేయాలంటే ఎన్నికలు తక్షణమే నిర్వహించి, రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు అమలు చేయాలని రామాగౌడ్ డిమాండ్ చేశారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ బలహీనపడుతోందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతోందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు.

## ఎన్జీఆర్ఐ శాస్త్రవేత్తకు గోల్డ్ మెడల్



**ఉప్పల్ అక్టోబర్ 09 ( జనం సాక్షి):** హబ్సిగూడలోని జాతీయ భూభౌతిక పరిశోధన సంస్థ(ఎన్ జీ ఆర్ఐ) చీఫ్ సైంటిస్ట్ డా. శ్రీనివాస శర్మకు జియోలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా సంస్థ రామకృష్ణన్ బంగారు పతకాన్ని అందుకున్నారు. నైనిటాల్లో జరిగిన వార్షిక సమావేశాల్లో ఈ అవార్డు అందజేశారు. భూ రసాయన శాస్త్రం చేసిన పరిశోధనలకు అవార్డును అందజేసినట్లు అవార్డు గ్రహీత డా. శ్రీనివాసశర్మ తెలిపారు.



# వయస్సు మీరిందా.. మీరే రిటైర్మెంట్ ప్రకటించుకోండి

*పార్కుకు వెళ్తే అక్కడ ఎందరో బెంచీలమీద, చెట్ల కింద, సిమెంట్ సోఫాల మీద కూర్చుని లోకాభి రామాయణం నడిపిస్తుంటారు. ఆ విషయం పట్ల మీకు అవగాహనా ఉంటే చర్చలో పాల్గొనండి. లేకపోతే చెవులు అప్పగించండి మీకు తెలియని విషయాలు తెలుస్తాయి. దగ్గరలో గుడి ఉంటే మరీ ప్రశస్తం. దైవ దర్శనం అవుతుంది. ప్రసాదం లభిస్తుంది. కాస్త తిని, కాస్త ఇంటికి తీసుకెళ్లండి, ఇంట్లో అనుకూల పవనాలు వీస్తాయి.*

వ్యాపారస్తులైన సరే, ఉద్యోగాలు నిర్వహించేవాళ్లయినా సరే పెరుగుతన్న వయస్సుకు విలువ ఇవ్వాలి, శరీరం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి, అప్పుడే ఒకరిమీద ఆధారపడకుండా జీవించే అవకాశం ఉంటుంది. కష్టపడేంతవరకు కష్టపడ్డారు, ఇక చాలు అరవై దాటిందా మీరు ఎలాంటి టెన్షన్స్ పెట్టుకోవద్దు.. ఎందుకంటే టెన్షన్స్ పెట్టుకుంటే సాధించే విషయాలు తర్వాత ముందు అర్యోగం పాడవుతుంది, లేనిపోని ఖర్చులు ఎదురవుతాయి, కుటుంబానికి భారం అయ్యే అవకాశం ఉంటుంది. ఎన్నో సాదించాలి అని కలలు కన్ని ఉంటారు,,, జీవితంలో ఎదురయ్యే పరిస్థితులు సహకరించనప్పుడు మీరు చేసేది ఏమి లేదు.. ఉన్నంతలో సర్దుకుపోవడం, అత్యశాలకు లోనవకుండా ఉండడమే... కాలం అన్నిటికి సమాధానం ఇస్తుంది.. మీ తాతల కాలంలో ఉన్నటువంటి పరిస్థితులు మీ తల్లితండ్రుల కాలంలో లేవు.. మీ తండ్రుల కాలంలో ఉన్నటు వంటి పరిస్థితులు మీ కాలంలో లేవు.. మీ కాలంలో ఉన్న పరిస్థితులు మీ వారసులకు ఉండవు... మారుతూనే ఉంటాయి.. ఈ చిన్నా లాజిక్ అర్థం చేసుకుంటే మీరు ఎల్లప్పుడూ సంతృప్తిగా ఉంటారు.. ఎదుటివారికి ఉంది, నాకు కావాలి అనే ధోరణిని మార్చుకోండి.. ఎవ్వరికి ఎంత దొరకలో, ఎంత ఉండాలో అంతే ఉంటుంది.. సంతృప్తికి మించిన అమృతం మరొకటి లేదు.. అనే సత్యాన్ని గ్రహిస్తే మీరు ఎక్కడ ఉన్నా సంతోషంగా ఉంటారు.. ప్రభుత్వ ఉద్యోగులకైతే రిటర్మెంట్ అనే ఆప్షన్ ఉంటుంది.. వ్యాపారస్తులకు, ప్రైవేట్ ఉద్యోగాలు చేసేవారికి ఉండదు అందుకే మీకు అరవై దాటిందా మీకు మీరుగా రిటర్మెంట్ ప్రకటించుకోండి.. మీ బరువు బాధ్యతలు వచ్చే తరాలకు అప్పగించండి, వాళ్ళు ఎం చేస్తారో, ఎలా చూస్తారో అనే దిగులు అవసరం లేదు, ఉన్న కష్టాలు, బాధలు అన్నిటిని తీసేయండి.. మీకు మీరుగా బ్రతకండి...తర్వాత జీవితం ఆనందంగా గడిపేయొచ్చు. మీ స్వంత పనులు చేసుకుంటూ మీకు మీరుగా బ్రతకండి.. ప్రతి క్షణాన్ని ఆస్వాదిస్తూ బ్రకండి.. ఉద్యోగంలో ఉన్నప్పుడు, వ్యాపారం చేస్తున్నప్పుడు మీకు సమయం అనేది తెలియకుండా పోతుంది.. ఆ సమయంలోనే హడావుడిగా జీవితాన్ని గడిపేశారు.. ఇంకా మీ పనులు ప్రశాంతంగా నిదానంగా సాగించండి.. మరో ప్రపంచంలోకి అడుగువేయండి.. కుటుంబం కోసం, సమాజం కోసం కాకుండా మన కోసం మనం జీవించే గొప్ప అవకాశం రిటైర్మెంట్. మనుమలు, మనుమరాళ్ళతో సరదాగా ఉండండి, వాళ్లలో ఉండే లోపాలను గ్రహించండి, వారికి మంచి నడవడికను అలవాటు చేయండి, బంధుమిత్రులతో కలివిడిగా ఉండండి, ఆర్థికపరమైన వాటి విషయాలలో దూరంగా ఉండండి, ఆర్థికపరమైన లావాదేవీలు, మంచి చెడు అన్ని విషయాలను భావితరాలకు

**ఇంట్లో ఉన్నపుడు అవసరాలన్నీ కూర్చున్న చోటికి రావాలనుకోకండి. శరీరానికి వ్యాయామం అవసరం,ఇంట్లో ఉన్నప్పుడు ప్రతి చిన్న విషయానికి ఎదుటివారి మీద ఆధారపడకండి, దాహం వేస్తే వెళ్లి తాగండి. నీరు ఒలికితే తుడవండి. కళ్ళజోడు కనపడక పోతే వెతుక్కోండి. ఏదైనా వస్తువు కావాలంటే వెళ్లి తెచ్చుకోండి. చేతనైతే, చేయనిస్తే, చిన్నపాటి ఇంటిపనులు చేయండి. పిల్లకాయలు ఉంటే, వింటే పురాణ కథలు, వీరుల గాధలు, దేశ చరిత్రను చెప్పండి.**



అప్పగించేసేయండి, ఆర్థికలావాదేవీలు ఎదురైతే కొడుకులు, కోడళ్లను లేదా కూతుర్లకు, అల్లుండ్లను అడగండి అని చెప్పండి, కొన్ని విషయాలలో చూసి చూడనట్టు వదిలేయండి, మీ పెద్దరికాన్ని మరింత వన్నె తెచ్చినవాళ్లు అవుతారు, మీ మనస్సు లో అశాంతి చేరకుండా ఉంటుంది, ప్రతిరోజూను నూతంతంగా ఆహ్వానించండి, ఉదయాన్నే లేవండి. మీ బజార్లోనో, పార్కు లోనో అర్ధగంట వాకింగ్ చేయండి. యోగ చేసే అవకాశం ఉంటే చేయండి, పార్కులలో ఉచితంగా యోగ నేర్పిస్తుంటారు, అందులో చేరండి, ఎదురుపడ్డ వాళ్ళని నవ్వుతూ పలకరించండి. ఇంటికి వచ్చి గెడ్డం గీసుకోండి. జుట్టుంటే రంగు వేయండి. స్నానం చేసి ఇస్త్రీ బట్టలు వేసుకోండి. టిఫిన్ తిని ఇంట్లోంచి బైట పడండి. దగ్గర్లో పబ్లిక్ లైబ్రరి ఉంటే అది మూసేదాకా దినపత్రికలు చదవండి. దగ్గర్లో షాపింగ్ మాల్ ఉంటే, చేతులు వెనక్కి కట్టుకుని దుకాణాల బాహ్య సౌందర్యాన్ని చూస్తూ ఆస్వాదించండి. మధ్యాహ్నం భోజనం తర్వాత కాసేపు కునుకు తీయండి. సాయంత్రం లేచి మొహం కడుక్కుని, టీ తాగి లైబ్రరీ చేరండి. ఇప్పుడు నచ్చిన పుస్తకాలు చదవండి. టీవీ లలో వచ్చే సినిమాలను చూడండి, సమావేశాలలో, సభలలో పాల్గొనండి, కొత్త విషయాలు తెలుస్తాయి, మీకు తెలిసిన విషయాలు తెలియజేసే అవకాశం ఉంటుంది. పార్కుకు వెళ్తే అక్కడ ఎందరో బెంచీలమీద, చెట్ల కింద, సిమెంట్ సోఫాల మీద కూర్చుని లోకాభి రామాయణం నడిపిస్తుంటారు. ఆ విషయం పట్ల మీకు అవగాహనా ఉంటే చర్చలో పాల్గొనండి. లేకపోతే చెవులు అప్పగించండి మీకు తెలియని విషయాలు తెలుస్తాయి. దగ్గరలో గుడి ఉంటే మరీ ప్రశస్తం. దైవ దర్శనం అవుతుంది. ప్రసాదం లభిస్తుంది. కాస్త తిని, కాస్త ఇంటికి తీసుకెళ్లండి, ఇంట్లో అనుకూల పవనాలు వీస్తాయి. అప్పుడప్పుడు మంచి ప్రవచనాలు కూడా ఆలకించవచ్చు. వెళ్లే దారిలోనో వచ్చే దారిలోనో అక్కడక్కడా పదిమంది గుమిగూడి ఉంటారు. దూరం నుండి విషయం తెలుసుకోండి. ఉద్యోగంలో ఉన్నపుడు, వ్యాపారంలో ఉన్నప్పుడు చూడని, చూడలేని ప్రపంచాన్ని నింపాదిగా చూడండి, ఆస్వాదించండి. పార్కులలో మొక్కలు నాటండి, వాటిని పరిరక్షించండి, మీరు పెంచే చెట్ల వలన పూలు, కాయలు, పండ్లు వస్తే అవి మీకు ఆనందాన్ని ఇస్తాయి, మరియు ఇతరులకు ఉపయోగపడుతాయి. వివిధ కార్యక్రమాల పట్ల అవగాహనా కలిగించండి, ఇంట్లో లేకుండా పోతే ఏమైనా అనుకుంటారేమో అని భయపడకండి. ఏమీ అనుకోరు. పైగా సంతోషిస్తారు. ఎందుకంటే ఇంట్లో ఉంటే మీకు సపర్యలు చేయాలిగా. ఇంట్లో ఉన్నపుడు అవసరాలన్నీ కూర్చున్న చోటికి రావాలనుకోకండి. శరీరానికి వ్యాయామం అవసరం,ఇంట్లో ఉన్నప్పుడు ప్రతి చిన్న విషయానికి ఎదుటివారి మీద ఆధారపడకండి, దాహం వేస్తే వెళ్లి తాగండి. నీరు ఒలికితే తుడవండి. కళ్ళజోడు కనపడక పోతే వెతుక్కోండి. ఏదైనా వస్తువు కావాలంటే వెళ్లి తెచ్చుకోండి. చేతనైతే, చేయనిస్తే, చిన్నపాటి ఇంటిపనులు చేయండి. పిల్లకాయలు ఉంటే, వింటే పురాణ కథలు, వీరుల గాధలు, దేశ చరిత్రను చెప్పండి. ఇకపోతే, ఖర్చుతో కూడుకున్న కాలయాపన అంటారా – పెండింగు పెట్టిన సొంత పనులు, ఇంటి పనులు, తీర్థ యాత్రలు, దేశ, విదేశీ యాత్రలు లాంటివి కోకొల్లలు. ఆకాశమే హద్దు. జీవితం చాలా అందమైంది. అంతకన్నా ఎంతో విలువైంది. బ్రతకడం కాదు, జీవించాలి. జీవిస్తూ బ్రతకాలి.. ఉన్నది ఒక్కే ఒక్క జిందగీ..

డాక్టర్. వై.సంజీవ కుమార్,
ఫౌండర్, ప్రెసిడెంట్, స్కై ఫౌండేషన్,
9393613555, 9493613555



## బోడ్రాయి పండుగ ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**హయత్ నగర్, అక్టోబర్ 09 (జనంసాక్షి) :** హయత్‌నగర్ గ్రామం లో అక్టోబర్ 09, 10, 11, 12 తేదీలలో జరగబోయే బోడ్రాయి ఉత్సవం సందర్భం గా బోడ్రాయి ప్రతిష్టాపన జరుగుతున్న ప్రాంగణాన్ని ప్రత్యక్షంగా స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్శన లో రోడ్లు, విద్యుత్, తాగునీటి సదుపాయం, శానిటేషన్ తదితర అవసరమైన పనులు సమయానికి పూర్తయ్యేలా సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవం విజయవంతంగా జరగడానికి అన్ని చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ తెలిపారు.

